# 7

# క్షమాపణ

క్రైస్తవ్యానికి కేంద్ర స్థానమైన అంశమేదైనా ఉంటే, అది క్షమాపణ. మనవంటి పాపులను క్షమించడానికి దేవుడు ఎంతో అక్కర గలవాడైయుండి దానికొరకు ఆయన సాధ్యమైనంత హెచ్చుయిన విలువను చెల్లించాడు. దేవుడు తన సొంత కుమారుని ఈ లోకమునకు మన మధ్య సంచరించుటకు, జీవించడానికి, సరియైన మార్గాన్ని మనకు బోధించుటకు మనం అనుభవించే శోధనలు, బాధలు అనుభవించుటకు పంపాడు. మరియు మనం రక్షింపబడడానికిగాను కల్వరి సిలువలో బహు ఘోరమును, కఠోరమైన మరణాన్ని అనుభవింపజేశాడు. "ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" (2 కొరింథీ. 5:21).

ఎన్నశక్యముగానంత తన కృపను దేవుడు పెంతెకొస్తు దినాన ప్రదర్శించాడు. దేవుని కుమారుని మరణం (రక్తం) కొరకు కేకలు వేసిన ఆ జనులనే, పేతురు ప్రసంగంచేత హృదయాలను ఛేదించి, "–సహోదరులారా, మేమేమి చేతుము?" అని అడిగేలా చేశాడు. అందుకు దైవ ప్రేరేపితుడైన పేతురు "–మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు ..." అని తెలిపాడు (అపొ. 2:37, 38). దానికి మూడువేల మంది లోబడినప్పుడు, దేవుడు వారిని ఉచితంగానే క్షమించాడు.

సత్యమేమంటే, విధేయతతో ఆయనవైపు తిరుగునంత విశ్వాసం మనకు కలిగి యున్నప్పుడు మన పాపములన్నిటిని క్షమించడానికి దేవుడు సంసిద్ధుడై నిలిచియున్నాడు. తన స్నేహితుల యొక్క ఆదరణ, ప్రోత్సాహము అవసరమైయున్న సమయంలో పేతురు ప్రభువును ఎరుగనని చెప్పిన తరువాత, పేతురు తిరిగి రావడం నిరర్థకమైంది. అయితే పేతురు తన పాపం విషయమై పశ్చాత్తాపం పొందినప్పుడు, దేవుడు అతనిని కేవలం క్షమించడం మాత్రమేగాక, పెంతెకొస్తు దినాన నిండు సువార్త ప్రకటనను చేసే అవకాశాన్ని సహితం అతనికి ప్రసాదించాడు. ప్రతి జాతి మనుష్యులు దేవుని వద్దకు రాగలుగునట్లు దేవుని రాజ్యపు ద్వారాలు తెరిచేలా పేతురు ఆ తాళపు చెవిని వినియోగించాడు.

### క్షమించబడినవాడు క్షమించాలి

దేవుని క్షమాపణను ధ్యానించడం ఆశ్చర్యకరమైనదే అయ్యున్నా, మనం ఆయనకు విరోధంగా పాపం చేసినప్పుడు ఆయన మనలను ఎలా క్షమించాడో

మనయెడల అపరాధములను చేసినవారిని మనం కూడా అలాగే క్షమించాలని ఆయన తెలియజేశాడు. మాదిరి ప్రార్థనలో ప్రభువైన యేసు ఈ విషయాన్ని యిలా సూచించాడు: "మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము" (మత్తయి 6:12). ఈ ప్రార్థనానంతరం, ఆయన దానికి యిలా చేర్చాడు: "మీరు మనుష్యుల అపరాధములను క్షమింపకపోయినయెడల, మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు" (15 వ.). పౌలు యిలా అన్నాడు, "ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి" (ఎఫెసీ. 4:32).

ఒకనాడు పేతురు ప్రభువును యిలా అడిగాడు: "-ప్రభువా, నా సహోదరుడు నా యెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతని క్షమింపవలెను? ఏడు మారుల మట్టుకా?" "అందుకు యేసు అతనితో ఇట్లనెను - ఏడుమారులమట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని నీతో చెప్పుచున్నాను" (మత్తయి 18:21, 22). క్షమాపణను గూర్చి బైబిల్లో చెప్పబడిన గొప్ప కథలలో ఒక దానిని ప్రభువు చెప్పాడు. తాను ఎన్నడూ చెల్లించలేనంత ఋణాన్ని రాజు సేవకులలో ఒకడు అచ్చియుండగా రాజు అతని ఉచితంగానే క్షమించాడు. మన కాలంలో అది 3 కోట్ల 60 లక్షల రూపాయలు అయ్యుండవచ్చు. అయితే దానికి కేవలం 50 రూపాయలు ఋణపడి ఉన్నవానిని ఆ సేవకుడు క్షమించలేకపోయాడు. రాజు తన సేవకుని యెడల ఏలాటి వైఖరిని అనుసరించాడో క్షమించనివారి యెడల దేవుడు అదే వైఖరిని అనుసరిస్తాడని ప్రభువైన యేసు తెలియజేశాడు:

> "... చెడ్డ దాసుడా, నీవు నన్ను వేడుకొంటివి గనుక నీ అప్పంతయు క్షమించితిని; నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడిదాసుని కరుణింపవలసియుండెను గదా అని వానితో చెప్పెను." అందుచేత వాని యజమానుడు కోపపడి, తనకు అచ్చియున్నదంతయు చెల్లించు వరకు బాధపరచువారికి వానినప్పగించెను. మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను (మత్తయి 18:32-35).

తప్పక, పాపక్షమాపణ విషయంలో దేవుడు ఏ విధమైన హద్దులను నియమించలేదనేది దీనివలన విదితమైయుంది. ఎంతటి ఘోరమైన నేరాలైనా దోషాలైనా క్షమించబడతాయి. దానికి తగినట్టుగా యితరులు వచ్చినప్పుడు మాత్రమే క్షమించడం కాదు. ప్రభువు యిలా అన్నాడు,

> మీ విషయమై మీరే జాగ్రత్తగా ఉండుడి. నీ సహోదరుడు తప్పిదము చేసినయెడల అతని గద్దించుము; అతడు మారుమనస్సు పొందిన యెడల అతని క్షమించుము అతడు ఒక దినమున ఏడుమారులు నీయెడల తప్పిదము చేసి యేడు మారులు నీ వైపు తిరిగి - "మారుమనస్సు పొందితిననిన"యెడల అతని క్షమింపవలెననెను (లూకా 17:3, 4).

ఈ ప్రతిపాదన ఎంత బలమైనదో ఆలోచించు ఒక సహోదరుని పాపమును గూర్చి మనం ఎరిగినప్పుడు, మనం అతని గద్దించాలి. ఇంకెవడో ఆ పని చేయాలని కనిపెడుతూ మనం వేచియుండకూడదు. అతడు మారుమనస్సు పొందినప్పుడు, మనం అతన్ని ఉచితంగాను, బహిరంగంగాను క్షమించాలి. అతడు మరలా అదే తప్పు చేసినా – మనం క్షమించవలసి ఉంటుంది. మారుమనస్సును పరీక్షించే పనిలో మనం ఉండకూడదు. మనది మాత్రం క్షమించే పనే పరీక్షించేదాన్ని దేవునికి విడిచిపెట్టాలి.

## క్షమాపణ మార్పును తెస్తుంది

నీవు క్షమించావంటే, దాన్ని నీవు మరచిపోతావని జనులు తరచుగా అంటూ ఉంటారు. దేవుడు క్షమించినప్పుడు ఆయన మరచిపోడు. "వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనను" అని ఆయన అన్నాడు. క్షమించి మరచి పొమ్మని మనం ఎక్కడా చెప్పబడలేదు. సత్యమేమంటే, కొన్ని అనుభవాలను ఎన్నడు మరచిపోని విధంగా మనం దేవునిచే నిర్మింపబడ్డాం. ఏదియెలాగున్నా, దాని విషయమైన అభ్యంతరాన్ని, దానికై పగ తీర్చుకోవాలనే భావాన్ని మన మనస్సు గుర్తు చేసినా దాన్ని పూర్తిగా వదలివేశామనే భావంతో పోవచ్చు. తన తప్పు విషయంలో ఒకని మన్నించినప్పుడు, అతడు దానిని ఎన్నడు చేయనివానివలెనే అతనికి మన వైఖరిని కనుపరచాలి.

దేవుని క్షమాపణను బైబిలు ఎలా వర్ణించిందో చూద్దాం. ఈ భావనను అధికంగా గ్రహించేందుకు అది మనకు సహాయపడవచ్చు. "పాపక్షమాపణను" గూర్చి మనం చదువుతాం. ఒక అప్పు చెల్లింపబడిన తరువాత, దాని విషయంలో మనం యిక ఋణస్థులమై యుండము గదా; అది పూర్తిగా చెల్లింపబడింది. 1 యోహాను 1:9లో మనం యిలా చదువుతాం: "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును." పాపము ఆత్మను కళంకంగా చేస్తుంది. క్షమించబడినప్పుడు మనం శుద్ధీకరింపబడతాం. పాపములు "తుడిచివేయబడతాయని" కూడా బైబిలు తెలుపుతోంది. అపొ. 3:19లో పేతురు యిలా అన్నాడు, "మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి." పేతురు దినాల్లో విద్యార్థులు మైనపు పలకల మీద వ్రాశేవారు. ఒకడు తప్పు చేసినప్పుడు, ఒక రూలర్ (రూళ్ల కర్ర) తీసికొని దానిపై రుద్దినట్టయితే తప్పు చెరిగిపోయి తిరిగి వ్రాయడానికి అది సిద్ధంగా ఉండేది. దేవుడు పాపమును క్షమించినప్పుడు, పాపాలు తుడిచివేయబడినవై మన జీవితాలు తిరిగి వ్రాయబడడానికి సిద్ధమై ఉంటాయి.

దానికి లోబడేవారికి క్షమాపణ అనేది జీవితాన్ని మార్చే ఆజ్ఞయై ఉంది. పగను హృదయంలో ఉంచుకునే దానికన్న మానసిక, ఉద్వేగ, ఆత్మ సంబంధమైన ఆరోగ్యాన్ని ఎక్కువగా పాడుచేసేది మరేది ఉండదు. క్షమింప మనం నిరాకరించినప్పుడు, జీవితం విషాదకరంగాను, బాధాకరంగాను మారుతుంది. ఉద్వేగపు బాధచే పొందిన భౌతిక వేదనతో మనం జీవిస్తాం. ఏదో ఒక విధంగా మనలను పరాభవం చేసిన ప్రతివానిపై

మనం కోపగించుకొంటూ ఉంటాం.

కోపము, దురభిప్రాయము అనేవి మనకును, దేవునికిని మధ్య గోడగా నిలిచి ఉండవచ్చు. ఇతరులను క్షమించ తప్పిపోవడంవలన మన సొంత సమస్యలకు దేవునికి బహిరంగంగా విన్నపం చేసికొనే మన సామర్థ్యం సన్నగిలి పోవచ్చు. పగ అనేది ఎవరిని ద్వేషిస్తుందో వారికంటె ఎవరు దాన్ని ఉంచుకున్నారో వారికి ఎక్కువ హాని కలిగిస్తుంది.

## ముగింపు

"అతడు క్షమింపబడ తగినవాడు కాదు" లేదా "తన్ను క్షమించుమని ఆమె ఎన్నడ ూ నన్ను అడుగలేదు" అని ప్రజలు కొన్ని సార్లు అంటారు. ప్రభువునందు దేవుడు మనలను క్షమించునట్లు మనం క్షమించాలి. యేసు సిలువలో వ్రేలాడుతూ, "తండ్ర ీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము" (లూకా 23:34). ఆయన ఎవరి కొరకు ప్రార్థించాడో వారు, మారుమనస్సు పొందలేదు సరిగదా, క్షమించుమని కూడా వారు కోరినవారు కారు. అయినా క్రీస్తు వారిని క్షమించ వేగిరపడ్డాడు. తరువాత సువార్తకు లోబడిన వారిని దేవుడు క్షమించాడు. మనచుట్టు ఉన్నవారిని మనం క్షమించినప్పుడు, మత్సరము, పగ అనేవాటి భారినుండి మనం దూరంగా ఉంటాం లేక స్వతంత్రులమై ఉంటాం. అలాగైనంత మాత్రాన వారు దేవునిచే క్షమింపబడ్డారని దాని భావం కాదు. ఇతరుల పట్ల దేవుని క్షమాపణ వారు చేసేదాన్ని బట్టి ఉంటుంది కాని మనం చేసేదాన్ని బట్టి ఉండదు. మన సొంత మంచికి, క్షేమానికి మనం క్షమించవలసినవారమై ఉంటాం. మరియు మన బాంధవ్యం దేవునితోను, యితరులతోను సరిగా ఉండడానికి మనం క్షమించవలసి ఉంటుంది.